# STUDENT STUDY PROJECT & Field Trip to

# TRIPURANTHAKAM TEMPLES

2019-2020.

# శ్రీ త్రిపురాంతక క్షేత్ర ప్రాముఖ్యత

ప్రాచీన మంత్ర చైతన్య విద్యలకు ప్రతీకగా నేటికీ నిలిచి ఓషధీ సమన్వితో! మహిమాన్వితమంలో ప్రఖ్యాతిగాంచిన శ్రీశైల మహాక్షేత్రానికి తూర్పు ద్వారంగా చెప్పబడుతూ శైవ, శాక్తేయ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైన మహిమాన్వితమైనది అయినది శ్రీ త్రిపురాంతక మహాక్షేత్రం ఇట్టి ఈ దివ్యక్షేత్రాన్ని గూర్చి స్కాంధపురాణంలోని శ్రీశైలఖండంలోని చతుర్థాధ్యాయము 76వ శ్లోకంలో

"త్రైలోక్యపావనం తీర్థం త్రిపురాంతకముత్తమం"

అంటూ ఈ ఉత్తమమైన త్రిపురాంతకక్షేత్రం మూడులోకాల్లోనూ మిక్కిలి పవిత్రమైనది అన్నాడు వ్యాసమహర్షి.

త్రిపురాంతకేశ్వరుడు ఆవిర్భవించిన దివ్యప్రదేశము "కుమారగిరి"గా ప్రసిద్ధి చెందింది. మొదట ఈ కొండకు "ఆదిశైలము" అని పేరుండేది. ఈ కొండకే "అరుణాచలం" అని, "కుమారాచలం" అని, "తామ్రాయపు కొండ" అని పేర్లున్నాయి. అని మహాకవి రావిపాటి త్రిపురాంతకుడు పేర్కొన్నాడు.


ఈ కుమారగిరికి దక్షిణ సోపానములకు దగ్గర రోడ్డు నానుకొని మూలస్థానేశ్వర స్వామి దేవాలయమున్నది. ఈ మూలస్థానేశ్వరుడు అత్యంత మహిమోపేతుడు. అందువల్లనే అనేక మంది రాజులు ఈ స్వామికి అంగరంగ వైభోగాలకు గాను అనేక దానములు చేసినట్లు శాసనములున్నవి.

ఈ మూలస్థానేశ్వరుని ప్రక్కనే "శివాయ విష్ణురూపాయ, శివరూపాయ విష్ణవే" అన్నట్లు లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయము ఉన్నది. మూలస్థానేశ్వరునికి ఆగ్నేయ దిశగా పంచబ్రహ్మలచే ప్రతిష్ఠింపబడిన పంచలింగముల దేవాలయము కలదు. ఆ స్వామికి ఈశాన్యదిశలో సప్తఋషి ప్రతిష్ఠితమైన గోస్తనాకృతిగ నిలిచిన లింగములు గలవు. ఈ లింగములను పూజించినచో ఆయురారోగ్య విజ్ఞానములు కలుగును.


స్థల పురాణము
ఈ క్షేత్రంలో త్రిపురాసుర సంహారం జరిగినట్లు
తరువాత శివుడు ఇచ్చట కుమారగిరిపై త్రిపురాంతకేశ్వరుడిగా వెలసినట్లు
అగ్నిగుండం నుండి ఉద్భవించిన బాలత్రిపుర సుందరి రాక్షస సంహారం
త్రిపురాంతక వీరేశ్వరంగా వెలసియున్నట్లు చెప్పబడుతుంది. కుమారస్వామి తారకాసురుని
యోగిని మూర్తులు ఇక్కడ దర్శనమిస్తారని ప్రతీతి ఒకనాడు శ్రీశైల
ఉత్తరభారతం మరియు ఆంధ్రప్రదేశ్ లోని నర్కారు ప్రాంతాలవారు
ఇంతటి మహిమోపేతమైన యీ క్షేత్రాన్ని శ్రీశైలదేవస్థానం తన పరిధిలో
దేవాలయములను నిర్వహిస్తోంది.
— కార్యనిర్వహణాధికారి. శ్రీశైలం.



Thripuranthakam





సం॥రమ్ము క్రీ.శ. 1255 లో త్రిపురాంతక మహాదేవరకు సంధ్య అంగరం

భోగములకు దానమిచ్చుచూ శాసనములు చేయించెను.

కాయస్థవంశీయులైన జన్న దేవమహారాజు శక సం॥రం 118

సాధారణ సం॥ర కార్తీక బహుళ అమావాస్య గురువారం త్రిపురాంతకేశ

అంగరంగ వైభోగాలకు పల్నాటి సీమలోని గంద్రకోట, అనుగురా

బయన్నవనమును ధారపోసి ఇచ్చుచూ శాసనము చేయించెను.

రుద్రమదేవికి విధేయుడైన శ్రీ త్రిపురాంతకుడు (కాయస్థరాజు)

శక సం॥రం 1194 అంగీరస సం॥ర ఆషాఢ శుద్ధ చతుర్దశి శ్రీ త్రి

మహాదేవరకు మూడు పట్టెల గంగావతారము, ఒక పెద్దపూవు,

ఒక మానుంగుబోడినూలు, ఒక మొల్లపూవు, రెండు పహెండి ఆకులు,

గంటకాలు సమర్పించుచూ శాసనము వ్రాయించెను.

రుద్రదేవమహారాజు కాకతి ప్రతాపరుద్రుని పుణ్యముగా ఖర

సం॥రం 15 గురువారం ఒక దానం చేయించుచూ శాసనం వ్రాయించె

అంబదేవుడు శక సం॥రం 1212 వికృతి నామ సం॥ర భాద్రపద బ

అమావాస్య నాడు సూర్యగ్రహణంలో త్రిపురాంతక దేవరకు ప్రాతః, స

మధ్యాహ్నిక సంధ్య నడుమ చన పెర ఒక అవసరం కల్పించుచూ ఒక

శాసనం వ్రాయించెను.

ఈ విధమైన పందలాది దాన శాసనముల బట్టి శ్రీ త్రిపురాం

దేవాలయము ఒకప్పుడు ఎంతో వైభవముగా నుండెడిదని తెలియుచున్న



[redacted]

# Field Trip to Medapi Village in prakasam District

2018-2019.

20







Field Trip to Chanda
Varam Buddhist
Stupa in praka
sam District

2019-2020

బౌద్ధ వాస్తు నిర్మాణంలో స్తూపానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. కాని బౌద్ధమతానికి పూర్వమే స్తూపాల నిర్మాణం ఉన్నట్లు తెలుస్తున్నది. నాడు రాజులు, మహావ్యక్తులు మరణించినపుడు వారి శరీర అవశేషాలపై స్తూపాలు నిర్మించారు. కాని బౌద్ధులే స్తూప నిర్మాణంలో ఉత్సాహన్ని చూపి బౌద్ధ సాంప్రదాయకంగా విస్తరించారు. బుద్ధుడు, అతని శిష్యుల చితి నుంచి పుట్టిన ధాతువు పై కట్టబడ్డ దిబ్బ వంటి నిర్మాణం కావున దీనికి స్తూపం అని పేరు. నిత్య పూజ నిమిత్తం చైత్య గృహాలలో కూడా స్తూపాలను నిర్మించుకొనేవారు.

స్తూపాలు మూడు రకాలు:


అవి: 1. **శారీరక స్తూపాలు:** ఇవి ఎముకలు, గోళ్ళు, దంతాలు, వెంట్రుకలు మొ॥న శారీరక అవశేషాలపై నిర్మించేవి. ఉదా:- భట్టిప్రోలు, జగ్గయ్యపేట ఘంటశాల, అమరావతి

2. **పారిభోజిక స్తూపాలు:** బౌద్ధ ఆచార్యులు ఉపయోగించిన వస్తువులు జోలె, దుస్తులు, భిక్షాపాత్ర మొ॥న వాటిపైన కట్టినవి.

3. **ఉద్దేశిక స్తూపాలు:** ధాతువులు లేకుండా కొండలను తొలిచి నిర్మించేవి ఉదా: అనకాపల్లి సమీపంలోని శంఖవరం లోని లింగాల మెట్ట.

## స్తూపం అండం:

స్తూపానికి ప్రధాన భాగం అండం. ఇది గోళం బోర్లించినట్లు వుంటుంది. అండం చుట్టూ దాన్ని ఆనుకొని క్రింది నుంచి కొంత ఎత్తు వరకు వేదిక వుంటుంది. దీని చుట్టూ శిలాప్రాకారం, శిలాద్వార తోరణాలుంటాయి.


చందవరం బౌద్ధస్తూపము
BUDDHIST STUPA AT CHA DAVARAM



**ప్రదక్షిణాపథం :-**

అండం పైభాగాన ఒక ఛత్రం ఉంటుంది. స్తూప తోరణాల ద్వారాలమీద జాతక కథలు, బుద్ధుని జీవిత విశేషాలు మనోహరంగా చెక్కబడి ఉంటాయి. ఉదా:- సాంచి బార్హుత్ స్తూపాలు

**హార్మిక :**

అండం పైభాగాన హార్మిక (బుద్ధుని అవశేషాలను భద్రపరిచిన పెట్టె)

**ఛత్రం :**

హార్మిక మధ్యలో పైభాగాన ఒక ఛత్రం ఉంటుంది.

**చైత్యాలయం :**

బుద్ధవిగ్రహం కాని, ఉద్దేశిక స్తూపం కాని ఆరాధించబడే మందిరమే చైత్యాలయం లేక చైత్యగృహము.

**విహారం :**

వర్షాకాలంలో బౌద్ధభిక్షువులు నివసించే గుహలు

సంఘారామం :

ఒకే ఆవరణలో మూడు, నాలుగు విహారాలుంటే దానిని







సంఘారామం అంటారు. ఇవి స్తూపానికి సమీపంగా ఉంటాయి. ఇక్కడ మతానికి సంబంధించిన చర్చలు, గోష్ఠులు జరుగుతాయి .

## చందవరం :

ప్రకాశం జిల్లా దొనకొండ తాలూకాలోని చందవరం గ్రామానికి 3కి.మీ దూరంలో గుండ్లకమ్మ నదీతీరాన గల సింగారకొండమీద అత్యంత ఆకర్షణీయమైన బౌద్ధ స్తూపం ఉంది. 1974 నుంచి 76 వరకు రాష్ట్ర పురావస్తు శాఖవారు ఇక్కడ తవ్వకాలు జరిపారు. ఈ స్తూపం నిర్మాణం క్రీ.పూ 3వ శతాబ్దంలో అంటే అశోకచక్రవర్తి కాలంలో ప్రారంభించబడి తరువాత కాలంలో అంచెలు అంచెలుగా కొనసాగినట్లు తెలుస్తుంది. ఈ స్తూపం 30 మీటర్ల ఎత్తును కలిగి ఉంది. దీని అడుగుభాగం వ్యాసం 50 మీటర్లు. స్తూప అండంపై







